# కోరిక

మల్లవరపు శర్వాణి

"అమ్మా! ఇది నాకివ్వవే ఆడుకుంటాను" గారంగా అడిగాను అమ్మ మెళ్ళో చేతులు వేస్తూ. "తప్పమ్మా! ఇది అడక్కూడదు. నీకేది కావాలంటే అది కొనిస్తాను సరేనా!" అని అమ్మ సమాధానం.



సరిగ్గా పదహారేండ్ల తరువాత నా పెళ్ళి మురళితో సంప్రదాయబద్ధంగా జరిగిపోయింది. మధ్య తరగతి మానవులం కాబట్టి తూతూ మంత్రంగా జరిగి నేను అత్తవారింట కాలుమోపటం జరిగిపోయింది. మూడు నెలల మా దాంపత్య జీవనంలో ఎన్నో విషయాలు మనసు విప్పి మాట్లాడుకున్నాం. అందులో చెప్పుకోదగ్గవి ముఖ్యంగా రెండే రెండు. మావారి జీతం. ఆయనకున్న బాధ్యతలు. ఆ కారణంగా నాకున్న ఒకే ఒక కోరికను మనసులోనే అణచి వేశాను. రోజులు గడుస్తున్నాయి. మా మరిది చదువు కూడా పూర్తయింది. ఉద్యోగం రావడంతో బెంగళూరు వెళ్ళిపోయాడు. ఆడపడుచు పెళ్ళి చేశాం. ఈలోగా మాకు 'సుమ' ఉదయించింది. మా అత్తామామలు కాలధర్మం చెందారు.

*** *** ***

## మరో ఇంటిదైన

## రంభ

**లావుగా నునుపుదేలి ఉన్న తొడలూ, లోతై బొడ్డూ, జనానికి మతులు పోగొట్టే చిరునవ్వ తన స్వంతమైన రంభ ఇప్పటికే దేశం మొ మీద ప్రేక్షకుల గుండెల్లో గూడు కట్టుకు అయితే ఇప్పుడు తాజాగా చెన్నైలో ఒ విశాలమైన భవంతికి గృహ ప్రవేశం చేసింది.**



కాలచక్రం గిర్రున తిరిగి మేము మా పదునాల్గవ పెళ్ళిరోజు మా కుటుంబ సభ్యుల మధ్య జరుపుకున్నాం. ఆరోజు రాత్రి– "ఏమండీ ఎన్నో ఏళ్ళుగా నా మనసులో ఒక కోరిక వుంది. తీరుస్తారా!" అని అడిగాను. ఆయన నా తల నిమురుతూ–

"చెప్పు సత్యా! నోరు తెరిచి ఏనాడూ ఏమీ అడగలేదింతవరకు. తప్పక తీరుస్తాను" అని అన్నారాయన.

నేను తటపటాయించాను.

"సందేహించకు. నా జేబుకు మించిన ఖర్చా!" సూటిగా అడిగేశారు.

నేను బుంగమూతి పెట్టి–

"మీరిలా అంటారని తెలుసు. అందుకే ఇన్నాళ్ళ నుంచి కష్టపడి కూడబెట్టి వుంచాను. నేను కోరుకున్నది ఇక కావడమే తరువాయి" అన్నాను.

"అది కాదు సత్యా! నీకు తెలియని ఆర్థిక స్థితి కాదుగా మనది. ఉన్నంతలో నెట్టుకొస్తున్నాం. దేవుని దయ వల్ల అప్పులు పెద్ద మొత్తాల్లో లేవు. ఇక నువ్వు కోరేది నా జేబుకు బరువైతే ఎలా అని ఒక్క క్షణం అనుకున్నాను. అయినా నీ కోరిక నేను కాదనను. చెప్పు ప్లీజ్" అని బతిమిలాడారు చాలా సేపు.

అతి మెల్లగా 'అది' కావాలని అడిగాను. విన్న వెంటనే చిరునవ్వుతో–

"పిచ్చి సత్యా! ఇంత చిన్న కోరికను ఇన్నేళ్ళ నుంచి అణచుకున్నావా! మా చెల్లెలు పెళ్ళప్పుడే అడిగి వుండాల్సింది. అయినా మించిపోయిందేమీ లేదు. రేపే వెడదాం సరేనా!" అన్నారు.

సంతోషంతో ఆ రాత్రి నిద్ర కరువైంది నాకు. రాత్రంతా 'అది' నాదగ్గర వున్నట్టూ, అందరూ నన్ను మెచ్చుకున్నట్టూ కలలు.

మర్నాడు ఉదయాన్నే లేచి చక చకా పనులు చేసుకుంటున్నాను.

"సాయంత్రం రెడీగా వుండు. నీ కోరిక ఫలించే క్షణం వచ్చేస్తోంది" అంటూ బుగ్గ మీద చిటికేసి బైబై చెప్పి వెళ్ళారాయన ఆఫీసుకు. సాయంత్రం త్వరగా నేనూ, సుమా తయారై ఆయన రాక కోసం వేచివున్నాం. సమయం గడవటం లేదు.

'ఈయనింకా రాలేదేం' అనుకుంటూ అటూ ఇటూ పచార్లు చేస్తుండగా మా ఇంటివారి పాప 'ఆంటీ మీకు ఫోన్" అంటూ వచ్చింది. 'ఫోనెవరు చేసి వుంటారబ్బా!' అనుకుంటూ వెళ్ళాను.

"రండి రండి" అంది ఇంటావిడ నవ్వుతూ. నా దృష్టిలో పడింది వాళ్ళింట్లో కూడా వున్న నా 'కోరిక'ను చూసి. 'ఇంకొంచెం సేపట్లో నాకూ అది వుంచుకునే అర్హత కలుగుతుందిలే' అని గర్వంగా అనుకుంటూ ఫోన్ దగ్గరికి వెళ్ళాను.

"హలో ఎవరూ!"

"నేనే సత్యా. ఆఫీసు నుంచి మాట్లాడుతున్నాను. చెల్లాయికి సడెన్‌గా నెప్పులొచ్చాయట! ఏడవ నెలే అయినా డెలివరీ అయ్యేటట్టుందట! మావగారు రమ్మనమని ఫోన్ చేశారు. నేను మిత్రా నర్సింగ్ హోంకి వెడుతున్నా. నువ్వు అక్కడికి వచ్చేయ్ సరేనా!". ఆయన గొంతులో ఆదుర్దా కనిపిస్తోంది.

"సరే మరి" అని ఫోన్ పెట్టేయబోతుండగా–

"ఒక చిన్న రిక్వెస్ట్ సత్యా. ఏం అనుకోకు! బావగారి దగ్గర క్యాష్ తక్కువగా వుందట! నువ్వు దాచినది తెస్తే మనం సర్దవచ్చు. తరువాత ఆయన రిటర్న్ చేస్తారు గదా! ప్లీజ్! తెస్తావుగా! మర్చిపోవద్దు. క్యాష్ తెస్తావు కదూ" అని అభ్యర్థించారు.

నేను హతాశురాలినయ్యాను.

"అలాగే" అని హీన స్వరంతో సమాధానం చెప్పి ఇంట్లో కొచ్చాను. హాస్పిటల్‌కి వెడుతూ దారిలో ఒకటే ఆలోచన. నా ఆశాసౌధం కూలిపోతున్నట్టనిపించింది. తప్పని పరిస్థితి కాబట్టి ఇక ఆ డబ్బు ఆయనకిచ్చేద్దామని నిర్ణయించుకున్నాను. హాస్పిటల్‌కి చేరుకునేటప్పటికి మావారు నాకోసం ఆత్రంగా ఎదురు చూస్తున్నారు.

"డబ్బు తెచ్చేవా?"అడిగారు.

ఆయన చేతికిచ్చాను. ఏమైతేనేం గండం గడిచింది. మా ఆడపడుచు మగపిల్లవాణ్ణి కన్నది. తల్లీబిడ్డలిరువురూ క్షేమం. నేను దాచిన డబ్బు ఒక మంచిపనికి ఉపకరించినందుకు నాకు ఓపక్క సంతోషంగా వుంది.

ఇంట్లో ఏ పనీ చేయబుద్ధి కావడం లేదు. కళ్ళ ముందు 'అదే' మెదులుతోంది. నా మూడ్‌ను కనిపెట్టిన మావారు "రెండు నెలలు ఓపిక పట్టు సత్యా! డబ్బు సర్దుబాటు కాగానే నేను నిన్ను స్వయంగా తీసుకెళ్ళి కొంటానులే" అని అన్నారు.

"ఫర్వాలేదు. ఇప్పుడు తొందరేముందండీ" అని చిరునవ్వుతో కొట్టిపారేశాను గానీ మనసులో బాధగానే వుంది. చిన్నతనం నుంచీ నాకున్న కోరిక. ఎందుకో అదంటే అంత ఇష్టం! అమ్మను పెళ్ళిలో అప్పటి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా 'అది' అడగలేకపోయాను. పెళ్ళయ్యాక ఇంటి పరిస్థితి ఎప్పుడూ ఏవో ఖర్చులు వుండడంతో పెదవి విప్పలేకపోయాను. తీరా నా కోరిక తీరే సమయానికి బాధ్యత అనే గద్ద తన్నుకు పోయింది.

"సత్యా! సత్యా!" గట్టిగా కేకలు వినబడేసరికి ఆలోచనల నుంచి ఉలిక్కిపడి చూశాను. రెండు చేతులతో నన్ను చుట్టేస్తూ–

"నీ కల తీరే రోజు వచ్చేసింది. పద! షాప్‌కెళ్దాం" అన్నారాయన.

"ఎలా?"అంటున్న నన్ను మాట్లాడనివ్వకుండా–


"ఆలస్యం చేయకు. హఠాత్తుగా డబ్బు సమకూరింది. నీ కళ్ళలోని వెలుగు ఇప్పుడన్నా చూడనీ" అంటున్నారు.

"చీర మార్చుకుని వస్తానుండండి" అంటూ గబగబా దోపిన కుచ్చిళ్ళు దింపి చీరల్లో మంచి చీర తీసి కట్టుకుంటుండగా కాలింగ్‌బెల్ మోగింది. ఈవేళప్పుడెవరొచ్చారు చెప్మా! అనుకుంటూ తొంగి చూశా. 'హరి అన్నయ్య!'. ఎప్పుడొచ్చావురా నువ్వు అంటూ హాల్లోకి వచ్చాను గబగబా.

"రండి బావ గారూ! వూరక రారు మహాత్ములు" అంటూ సాదరంగా ఆహ్వానించారు అన్నయ్యను మావారు.

నిజంగానే మా అన్నయ్య సొంత మనిషిలా ప్రవర్తిస్తాడు. మా ఆడపడుచు పెళ్ళికి సైతం ఆర్థిక సాయం చేశాడు. అందుకే ఆయనకూ నాకూ అన్నయ్యంటే ఎంతో ప్రేమ, గౌరవం.

"మన రేణుకి ఇక్కడ దివ్య ఏజెన్సీస్‌లో ఉద్యోగం వచ్చిందమ్మా! డిపాజిట్ కట్టాలి అర్జెంటుగా. ఇప్పుడే కట్టాలన్నారు. లేకపోతే ఉద్యోగం ఇవ్వరట! ఈ వూళ్ళో మీరేగదా నాకున్న ఆప్తులు. ఏమైనా సహాయపడ్తారేమోనని వచ్చాను. ఇబ్బంది పడి నాకి




ప్వొద్దు. మీ దగ్గర వుంటేనే ఇవ్వండి. లేకపోతే ఎవరి దగ్గరైనా అప్పు ఇప్పించినా సరే!" అన్నాడు అన్నయ్య.

ప్రశ్నార్థకంగా చూశారు మావారు. అనేక ఆప దల్లో ఆర్థికంగా ఆదుకున్న అన్నయ్య ఒక వైపు. నా కోరిక మరో వైపు. తులాదండం ఊగిసలాడు తోంది. చివరకు ప్రేమే జయించింది. 'అన్నయ్య డబ్బు సమయానికందించినందుకు ఎంతో సంతో షించాడు. కళ్ళు కృతజ్ఞతతో మెరిశాయి. ఆపూట భోజనం చేసి వెళ్ళాడు. అన్నయ్య వెళ్ళగానే కుర్చీలో తలవాల్చి కూర్చున్నాను. నిస్సహాయతతో కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. నా అదృష్టానికి విధి పెట్టిన పరీక్ష అనిపించింది. చివరి నిమిషం వరకూ వచ్చి ఇలా జరగటం బాధాకరం. తల మీద చేయి పడేసరికి కళ్ళెత్తి చూశాను. ఆప్యాయంగా నా చేయి నొక్కారు మావారు.

"బాధ పడకు నీ కోరిక నే...పో...." అంటున్న ఆయన నోరు చేతితో మూశేశాను.

"ఇంకెప్పుడూ ఆ కోరిక గురించి డబ్బు సమ కూర్చవద్దు. అచ్చిరాలేదు మనకి. ఇక ఆ ఆశ వదిలేసుకున్నాను" అన్నాను నిర్లిప్తంగా.

"లేదు సత్యా! అలా అనకు" బాధగా నుదురు మీద చేయి వేశారు.

కొన్ని రోజులపాటు ఆ విషయం మర్చిపోండని శాసించాను నేను. నేను ఆ కోరికని అణచి వేసుకున్నాను కానీ, ఆయన మాత్రం ప్రతి రోజూ గుర్తు చేసుకుంటూ–

"నీ కోరిక తప్పక తీరుస్తాను సత్యా!" అని నిద్రలో సైతం కలవరిస్తూనే వున్నారు. మధ్యతరగతి జీవితాల్లో కోరిక ఎంత చిన్నదైనా తీరే మార్గం చాలా కష్టం అని జీవితం నాకు నేర్పిన పాఠమని తెలుసుకున్నానేను.

*** *** ***

కాలగర్భంలో మరో ఏడాది గడిచి పోయింది. మా సుమకు సంబంధాలు చూస్తున్నాం. ఆయ నను డబ్బు సంగతి చూడమని హెచ్చరించాను. ఆయన ఆఫీసులో ప్రావిడెంటు ఫండ్ నుంచి లోను తీసుకున్నారు. మిగతాది ఎక్కడో అప్పు చేసి డబ్బు సమకూర్చారు. సుమ పెళ్ళి సలక్షణంగా జరిగింది. అమ్మాయీ, అల్లుడూ హనీమూన్‌కు వెళ్ళారు. ఒకనాడు "ఏమోయ్! ఇంకా ఎన్నాళ్ళు మీ అల్లుడి హనీమూన్? ఇప్పట్లో తీరదా ఏమిటి?" అంటూ వెనుక నుంచి వచ్చి గట్టిగా వాటేసుకుంటూ అడిగారు మావారు.

"భలేవారే! ఇన్నేళ్ళొచ్చినా నన్ను వదలటం లేదు మీరు. మరి కొత్తగా పెళ్ళయిన వాళ్ళు వాళ్ళు. ఇంకా చెప్పేదేముంది?" అన్నాను.

'నాదేముందీ! రిటైరవ్వబోతున్నాను. ఎల్లుం డికి మన పెళ్ళై ఇరవై అయిదేళ్ళు నిండుతాయి. గుర్తుందా? ఏమేం స్పెషల్స్ చేస్తున్నావు? నేనొక గిఫ్టు ఇవ్వబోతున్నాను తెలుసా! నీకేం కావాలో కోరుకో" అన్నారు నన్ను ప్రేమగా చూస్తూ. కోరిక అని అనగానే 'అది' మెదిలింది నా మనసులో. అయినా మేమున్న స్థితి తెలును కాబట్టి– "మీరే ఒక గిఫ్ట్. నాకు వేరే గిఫ్ట్ ఎందుకండీ" అన్నాను.

"సత్యా!" హఠాత్తుగా నన్ను చుట్టిన ఆయన కళ్ళల్లో నీళ్ళు చూశా. ఇన్నేళ్ళలో ఆయన ఇంతగా కదిలిపోయింది ఈరోజే. ఎంతో హుషారుగా కనిపించారు. ఆ రాత్రి "సత్యా! రేపటి రోజు మన జీవితంలో మరచిపోలేని రోజు. అమ్మాయీ, అల్లుడూ వస్తున్నామని ఫోన్ చేశారు కూడా. నీ కళ్ళలో కోటి వెలుగుల్ని చూడాలి. ఆ వెలుగులు శాశ్వతంగా వుండిపోవాలి"ఎంతో భావగర్భితంగా అన్నమాటలివి.

"ఏమిటిలా మాట్లాడుతున్నారీరోజు?" అనున యంగా దగ్గరికి తీసుకుంటూ అన్నాను.

"సత్యా! నీ కళ్ళల్లో ఆనందపు కాంతులను చూస్తూ, నా ఒళ్ళోనే రాలిపోతే అంతకంటే కావ లసిందేముంది నాకు?" అని ఇంకా ఏదో అనబోతుండగా నేను అడ్డుకున్నాను. "అలాంటి మాటలు మట్లాడకండి. ఇంక నిద్ర పోండి" అంటూ మెడ వరకు దుప్పటి కప్పాను.

*** *** ***

సుప్రభాతం వినిపిస్తోంది. 'అరె నాకింకా మెలకువ రాకపోవటం ఏమిటి?' అనుకుంటూ పక్కకి చూశాను. ఆయన ప్రశాంతంగా నిద్రపోతున్నారు. ఎంత చక్కగా నవ్వుతున్నారు! మెల్లగా లేచి ఆయన నుదురు మీద ముద్దు పెట్టుకున్నాను. చల్లగా వున్నట్టనిపించింది. "ఏమండీ!" కదిపాను భయంతో. మిగతా దేహం కూడా చల్లగా వుంది. నిశ్చేష్టు రాలినయ్యాను. తరువాత ఏం జరిగిందో, ఎవరు వచ్చారో, ఏం చేశారో నాకు తెలియదు. రాత్రి జరిగిన సంభాషణ నాకు గుర్తొచ్చింది. దుఃఖంతో నా గుండెలు ఎగసిపడుతున్నాయి.

"అమ్మా!" సుమ పరుగెత్తుకుంటూ వచ్చి నన్ను పట్టుకుని ఏడ్చింది. రావలసిన బంధువు లందరికీ టెలిగ్రామ్స్ ఇచ్చాడు అల్లుడు. సుమ గద్గద స్వరంతో "అమ్మా! నాన్న నిన్న ఫోన్‌లో ఒక విషయం చెప్పారు. ఎన్నాళ్ళ నుంచో నువ్వు ఇష్టపడినా తను కొనలేకపోయాననీ, ఈ పెళ్ళి రోజుకు నీకు బహూకరిస్తే ఎంతో సంతోషిస్తావనే ఉద్దేశంతో తన బీరువాలో దాచివుంచాననీ చెప్పా రమ్మా! ఇదిగోనమ్మా" అంటూ ఎర్ర కాగితంలో చుట్టిన వస్తువును చూపించింది.

అది ఎన్నాళ్ళుగానో వేసుకోవాలని ఇష్టపడుతున్న నల్ల పూసల గొలుసు. నన్ను వెక్కిరిస్తూ కనిపిం చింది. ఎదురుగా ఆయన పార్థివ శరీరం 'నీ కోరిక తీర్చాను సుమా! ఇక నిశ్చింతగా నిద్రపోతు న్నాను' అన్నట్టు నవ్వుతోంది. నా పెదవుల వెంట ఒక నిస్తేజపు నవ్వు వెలువడినట్టనిపించింది.



## సుడిలేని నవీన్

నవీన్ హీరోగా నటించిన సినిమాలు హిట్ట వుతున్నా హీరోగా కావాల్సినంత క్రేజ్ రావడం లేదట అతడికి. కానీ ప్రస్తుతం కీర్తిరెడ్డి హీరోయి న్‌గా ఎవియస్ ఆదినారాయణ దర్శకత్వంలో వస్తున్న సినిమా కోసం రాజస్థాన్‌లో చేసిన పాటలు చూసుకున్నాక మాస్ ఫాలోయింగ్ తప్పకుండా వస్తుందంటున్నాడు నవీన్.